# 3

# ఒక తారతమ్యము మరియు ముగింపు స్తుతిగీతము

# (17-25)

ఆయన వ్రాయుచున్న పత్రిక ముగింపునకు వచ్చుచుండగా, యూదా అబద్ధ బోధకులను ఆదర్శమైన క్రైస్తవ ప్రవర్తనతో పోలుస్తూ, తారతమ్యమును చూపించాడు. క్రైస్తవులు దేవునితో కలిగియున్న సంబంధం విషయంలో బాధ్యతాయుతంగా ప్రవర్తించాల్సి వచ్చింది. వారు అపొస్తలుల పలుకులను జ్ఞాపకముంచుకుంటూ అతి పరిశుద్ధమైన విశ్వాసంలో తమ్మును తాము బలముగా బలపర్చుకొనుచుండవలెను. అదే సమయంలో ఆత్మసంబంధంగా బలహీనులైనవారి గూర్చి కూడ వారు సావధానం వహించాల్సిఉంది. వారు ఈ బలహీనులను ప్రోత్సహిస్తూ ప్రభువు కొరకు వారిని పున:స్థాపితం చేయాలి.

### ఒక తారతమ్యము:<br>విభజించు పరిహాసకులు, వారికి ఎదురుకక్షిగా,<br>విశ్వసనీయులైన విశ్వాసు (17-23)

**17-18అయితే ప్రియులారా, అంత్యకాలమునందు తమ భక్తిహీనమైన దురాశలచొప్పున**
**నడుచు పరిహాసకులుందురని మన ప్రభువైన యేసుక్రీస్తు అపొస్తలులు పూర్వమందు**
**మీతో చెప్పిన మాటలు జ్ఞాపకము చేసికొనుడి. 19అట్టివారు ప్రకృతి సంబంధులును ఆత్మ**
**లేనివారునైయుండి భేదములు కలుగజేయుచున్నారు. 20-21ప్రియులారా, మీరు విశ్వసించు**
**అతిపరిశుద్ధామైనదానిమీద మిమ్మును మీరు కట్టుకొనుచు, పరిశుద్ధాత్మలో ప్రార్థనచేయుచు,**
**నిత్య జీవార్థమైన మన ప్రభువగు యేసుక్రీస్తు కనికరముకొరకు కనిపెట్టుచు, దేవుని**
**ప్రేమలో నిలుచునట్లు కాచుకొని యుండుడి. 22సందేహపడువారిమీద కనికరము చూపుడి.**
**23అగ్నిలోనుండి లాగినట్టు కొందరిని రక్షించుడి, శరీరసంబంధమైనవారి అపవిత్రప్రవర్తనకు**
**ఏ మాత్రము నొప్పుకొనక దానిని అసహ్యించుకొనుచు భయముతో కొందరిని కరుణించుడి.**

**వచనములు 17-18.** ఇప్పుడు యూదా తన పాఠకులను, 3వ వచనంలో చేసినట్టుగానే, సూటిగా సంబోధిస్తున్నాడు. ఒక ప్రక్క తన పాఠకులు "పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన బోధ నిమిత్తము పోరాడవలెనని" (వచనము 3) అతడు తన పాఠకులకు ఇచ్చుచున్న మందలింపు, మరొక ప్రక్క వారికి అపొస్తలుల ద్వారా అందజేయబడిన క్రీస్తు **మాటలను జ్ఞాపకముంచుకొనవలెనని** చేయుచున్న మనవి, ఈ రెండింటి నడుమ ఉండిపోయి, సంఘమును ఎదిరించుచుండిన అబద్ధ బోధకులను యూదా వర్ణిస్తున్నాడు. తన పాఠకులను బలపరుస్తూ వారిని ప్రోత్సహించవలెననుది గ్రంథకర్త ఉద్దేశమై యున్నదనే

విషయం స్పష్టమవుతుంది. "మనకందరికి కలిగెడు రక్షణ" (వచనము 3) గూర్చి వ్రాయడం ద్వారా వారిని బలపర్చాలని మొదట అనుకున్నాడు, కాని వారిని "రహస్యముగా చొరబడిన" (వచనము 4) అబద్ధ బోధకుల గూర్చి హెచ్చరిస్తూ, వారి బారి నుంచి తప్పించాలను తాత్పర్యంతో వారికి వ్రాయాలని బలవంతం చేయబడ్డాడు. ఆయన "మనకందరికి కలిగెడు రక్షణ" గూర్చి వ్రాసినా లేదా అబద్ధ బోధకుల గూర్చి వ్రాసినా, క్రైస్తవులను వారి విశ్వాసములో బలముగా బలపర్చవలెననుదే యూదా యొక్క ఉద్దేశమై యుండింది.

తామే స్వయంగా భక్తిహీనులై యుండి, క్రీస్తు బోధలను వక్రీకరించువారు వారిలో నుంచే తలెత్తినప్పుడు క్రైస్తవులు ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదనే విషయాన్ని యూదా స్పష్టం చేసాడు. పాత నిబంధనలోను మరియు క్రొత్త నిబంధనలోను దేవుని ప్రజలలోనికి అక్రమంగా చొరబడి వారిని తమ సొంత ప్రయోజనం కొరకు ప్రయోగించుకొనినవారి గూర్చి పున:రుక్తము చేయబడిన కథలున్నాయి. వారి వ్యక్తిగత విషయాలను ముందుకు చొచ్చుకొనిపోనిస్తూ తమ కొరకే మహిమను సంపాదించుకొనడానికి సంఘమును సద్వినియోగము చేసుకొనువారు ఎల్లప్పుడూ ఉంటారు. **అపొస్తలులు తామే పూర్వమందు వారికి ఈ విషయాలను చెప్పారని** ఘోషిస్తూ తాను చెప్పదలచిన విషయాన్ని యూదా ఉద్ఘాటించి చెప్పుతున్నాడు. పౌలు పత్రికలను ప్రస్తావించడానికి బదులుగా, పేతురు చేసినట్లు (2 పేతురు 3:15, 16), "అపొస్తలులందరికి" సమష్టిగా సంబంధించిన విషయాలను యూదా విన్నవించుకుంటున్నాడు.

**మన ప్రభువైన యేసు క్రీస్తు** "అపొస్తలులు" అంటూ యూదా చెప్పుతున్నప్పుడు ఆయన మనస్సులో కచ్చితంగా ఎవరుండిరో నిశ్చయంగా తెలియదు. ఆయన యేసు సహోదరులలో ఒకటై యుండెను, గనుక యూదాకు పన్నెండు మంది అపొస్తలులు కూడ సుపరిచితులే అని ఒకడు భావించవచ్చు. పౌలు, యాకోబు గూర్చి, అనగా యూదా సహోదరుని గూర్చి, ఏదో ఒక అవగాహన ప్రకారం ఒక "అపొస్తలుడని" ప్రస్తావించాడు (గలతీ 1:19). యాకోబును మరియు తనను తాను యూదా ఈ అపొస్తలులతో కూడ లెక్కించుకునేవాడేనా? బర్నబా మరియు పౌలును లూకా రెండు పర్యాయములు "అపొస్తలులు" అని పిలుస్తున్నాడు (అపొస్తలుల కార్యములు 14:4, 14), అయితే వారు అంతియొకయ సంఘములోని అపొస్తలులని ఆయన భావించి యుండవచ్చు. ప్రభువు చేత అపొస్తలిక అధికారము ప్రత్యక్షంగా ప్రసాదింపబడిన పన్నెండు మంది మాత్రమే గాక ఇతరులను సహితం యూదా అపొస్తలులతో కూడ లెక్కించేవాడో కాదో స్పష్టంగా తెలియడం లేదు. పన్నెండు మంది అపొస్తలులలో ఒకనిగా తనను తాను లెక్కించుకొనకపోయినప్పటికిని, ఆయన అపొస్తలిక సందేశమును అందజేయుచుండినవారిలో ఒకడై యున్నాడని యూదా తనను తాను పరిగణించుకున్నాడనే విషయం స్పష్టంగా ఉన్నది.

క్రైస్తవ బోధలకు "అపొస్తలులు" సాధికారపూర్వకమైన మూలాధారమై యుండిరనేది యూదా యొక్క ప్రారంభ విషయమై యుండింది. సాధికారపూర్వకమైన ఉపదేశకులుగా వారికుండిన సామర్థ్యము చొప్పున వారిలో కనీసం పన్నెండు మంది మరియు పౌలు ఉండిరి (1 కొరింథీయులకు 15:5-9). పన్నెండు మంది అపొస్తలులలో ఎక్కువ మంది చేసిన పనుల గూర్చి మనకు కొంచెమే తెలియును. వారిలోని ప్రతి ఒక్కరు వారి ప్రాముఖ్యమైన ప్రభావాలు బహుముఖంగా విస్తరించిన విస్తృతమైన పరిచర్యలు చేసియుండవచ్చు; కాని

ప్రస్తుతానికి, యూదా తన మనస్సును ఇతర విషయాలపై కేంద్రీకరిస్తున్నాడు. అపొస్తలిక సందేశం ఒకటున్నదనే విషయాన్ని తన పాఠకులు ఎరిగియుండవలెనని ప్రభువు సహోదరుడు ఆశించాడు. అపొస్తలిక సందేశంలోని కీలకమైన అంశాలను యూదా ఎదుర్కొనుచుండిన అబద్ధ బోధకులు కాదనుచుండిరి. ఇందు మూలమున, విశ్వాసుల రక్షణ ప్రమాదంలో పడిపోయింది. సంఘం విశ్వసించు విషయం పట్టించుకొనాల్సిన ప్రాముఖ్యతయై యున్నది; సిద్ధాంతం ముఖ్యం.

**వచనములు 17-18.** (వారు) **మీతో చెప్పిన** అని యూదా వ్రాస్తున్నాడంటే, ఆయన అంశం యింకా అపొస్తలుల గూర్చినదే అయియుండెను. అబద్ధ బోధకుల గూర్చి క్రీస్తు అపొస్తలులు వారిని హెచ్చరించారు. క్రైస్తవ సిద్ధాంతో అబద్ధ బోధకులు రాజీపడి, ఆ మీదట అవినీతిమయమైన విధానాలకు పాల్పడటానికి ఇష్టపడుచుండిరనే విషయంలో యూదా పాఠకులు ఆశ్చర్యపడకుండాల్సింది. ఇలాంటి పరిస్థితులు ఏర్పడతాయని అపొస్తలులు క్రైస్తవులకు బోధించి యుండిరి.

అపొస్తలుల చేత జారీ చేయబడిన నిర్దిష్టమైన హెచ్చరికలను యూదా ఉదహరించి పేర్కొనలేదు, కాని క్రొత్త నిబంధనలో ఇలాంటివి ఎన్నో ఉన్నాయి. "అంత్య దినములలో" బయలుదేరు అబద్ధ బోధకుల గూర్చి పౌలు హెచ్చరించాడు (2 తిమోతి 3:1-5; అపొస్తలుల కార్యములు 20:29, 30; 1 తిమోతి 4:1-3 చూడుము). మరియు ఆయన వారిని యూదా పత్రికలో వ్రాయబడినటువంటి మాటల్లో వర్ణించాడు. ఈ పత్రికను యూదా పెంతెకొస్తు తరువాతి మొదటి రెండు దశాబ్దముల లోపలే వ్రాసియుండినట్లయితే, క్రొత్త నిబంధనలోని కొన్ని గ్రంథాలు అతనికి తెలిసియుండేదే. ఏది ఏమైనా, యెరూషలేములోని అపొస్తలులు ఇటువంటి హెచ్చరికలనే అనేకం జారీ చేసారని చెప్పుకొనడంలో కొంత సంశయమున్నది. పేతురు మాటలు యూదా మాటలకు చాలా దగ్గరగా ఉన్నాయి: "అంత్య దినములో అపహాసకులు అపహసించుచువచ్చి, తమ స్వకీయ దురాశల చొప్పున నడుచుకొందురు" (2 పేతురు 3:3).

**అపహాసకులు** అని అనువదింపబడిన గ్రీకు పదము (*empaiktēs*) క్రొత్త నిబంధనలో 2 పేతురు 3:3 మరియు యూదా 18లో మాత్రమే అగుపిస్తుంది. సహేతుకము మరియు సత్యము విఫలమైనప్పుడు, ధర్మరాహిత్యంతో దాని చేతులు కలపడానికి అపహాస్యం సిద్ధంగా ఉంటుంది. అపహాస్యం, ప్రజ్ఞగల ప్రతినిందలు, మరియు టక్కరి అంతర్భావములు ఈ లోక మర్యాదను అనుసరించువారికి ఆకర్షణీయమైనవై ఉంటాయి. అబద్ధ బోధకుల విషయంలో "భక్తిహీనమైన" అనే పదమును 15వ వచనంలో NASB నాలుగు పర్యాయములు ప్రయోగించుచున్నది. **తమ** (వారి) **భక్తిహీనమైన దురాశలను** ఈ వచనంలో యూదా మరొక పర్యాయం మన మనస్సుల్లోనికి రప్పిస్తున్నాడు. అబద్ధ బోధకుల భక్తిహీనతను పేర్కొనకుండా యూదా వీరిని ప్రస్తావించే సూచనలు అగుపించుట లేదు.

"అంత్య దినములు" అనే పదాన్ని పౌలు ఎక్కువగా ఇష్టపడ్డాడు, అయితే ఆయన మనస్సులో **అంత్యకాలమందు** అని యూదా వ్రాసిన మాటల్లో కంటె భిన్నమైన ఆలోచన మరొకటి లేకుండింది. "అంత్యకాలము" అనేది యూదా మరియు అతని పాఠకులు జీవించుచుండిన కాలమై యుండింది. (హెబ్రీయులకు 1:2 చూడుము, అచ్చట "ఈ దినముల అంతమందు" అని ప్రస్తావింపబడింది.) వారు అంత్యకాలములలో

జీవించుచుండిరనడానికి గల ఋజువుగా, యూదా తన పాఠకుల అనుభవాలను విన్నవించుకుంటున్నాడు, "తమ భక్తిహీనమైన దురాశల చొప్పున నడుచుకొను" "పరిహాసకులు" గూర్చిన ప్రవచనాల నెరవేర్పు వాటిలో కలిసియుండింది (1 తిమోతి 4:1 చూడుము). గత అనుభవాలు వారికి గుర్తుచేయుచుండిన హెచ్చరికలను యూదా పాఠకులు జ్ఞాపకముంచుకొనాల్సి యుండింది. అబద్ధ ప్రవక్తలతో తగిన రీతిలో వ్యవహరించడానికి అవసరమగు అధికారమును మరియు శక్తిని వారికి అపొస్తలిక హెచ్చరికలిచ్చును.

**వచనము 19.** ఇప్పుడు యూదా స్పష్టం చేస్తున్నాడు; అపార్థమునకు తానే ఉండకూడదని తాను ఆశిస్తున్నాడు. అపొస్తలుల ప్రవచనాలు యూదా సంబోధించిన సంఘాల్లోనికి అక్రమంగా చొరబడిన అదే అబద్ధ బోధకుల గూర్చిన ప్రస్తావనతో పలుకబడినవి **... వారునై యున్నారు** అని యూదా ప్రయోగిస్తున్న పదజాలములో ధిక్కారమున్నది. అదే పదమును ఆయన పదే పదే ప్రయోగిస్తున్నాడు (వచనములు 10, 12, 16). వారి బోధలను ఎదిరించినవారు **ప్రకృతి సంబంధులై** యున్నారని వారిని అబద్ధ బోధకులు నిందించారనేది సాధ్యమే, అది సంభావ్యము కూడ, బహుశా, వారు ఆత్మసంబంధముగా ప్రత్యేకమైనవై యున్న ప్రత్యక్షతలు కలిగియున్నారని సాధికారంతో ప్రకటించి యుందురు. అయితే ఖండితంగా ఇందుకు వ్యతిరేకమైన పరిస్థితి ఉండిందని యూదా చెప్పుతున్నాడు. వాస్తవానికి అబద్ధ బోధకులే "ప్రకృతి సంబంధులై" (*psuchikos*) యుండిరి. **పరిశుద్ధాత్మలేనివారునై యున్నది కూడా వారే.** "ప్రకృతి సంబంధమైన" అని అనువదించబడిన పదము ఆంగ్లము లోనికి అనువదించడానికి ఒక కష్టమైన పదమై యున్నది. వారి మనస్సులు మరియు హృదయాలుకేవలము మృగముల సంతోషంలో తప్ప మరి దేని యందును సంతృప్తిచెందనంతగా వారి సొంత కోరికల్లోనే నిమగ్నమై యుండింనవనేది ఈ మాటల్లో గల అవగాహనయై యున్నది.[1]

**భేదములు కలుగజేసినది**, అబద్ధ బోధకులే. క్రీస్తు శరీరంలో అనగా, తొలి రోజుల్లో వారు పొందిన సాంప్రదాయములకు అన్యమైన మరియు భిన్నమైన భోధలు మరియు అభ్యాసములతో నవకల్పనలు ప్రవేశపెట్టినవారు సంఘంలో విభజనలకు మూల కారణమై యున్నారని, యూదా అర్థంచేసుకున్నాడనే విషయం గమనార్హమైనదై యున్నది. అపొస్తలిక బోధలను అనుసరించిన యూదా మరియు ఇతరులు ఈ విభజనలకు మూలకారణమై యుండలేదు. లేక్కలేనన్ని సందర్భములలో, సంఘంలోనికి ప్రజలు క్రొత్త బోధలు ప్రవేశపెట్టారు. విశ్వసనీయంగా విశ్వాసులై యుండినవారు ఇందుకు ఆక్షేపణలు తెలిపినప్పుడు, వారే విభజనలు కలుగజేయుచున్నారని ఎల్లప్పుడు శ్రేష్ఠమైనవై యుండవు. యూదా సంబోధించుచుండిన సంఘములు ఈ నూతన ఉపదేశకుల మూలాన శ్రేష్ఠత్వము దిశగా ప్రగతి సాధించలేదు. సంఘంలోనికి నూతనంగా ప్రవేశించినవార విభజనలకు మూలకారణమై యుండిరి. సంఘమును పోటీపడుచుండు ముఠాలనుగా విభజించినది వీరే.

**వచనములు 20-21**. క్రైస్తవులు వారి సొంత ఆత్మసంబంధమైన శ్రేయస్సు విషయంలో వారే బాధ్యులై యున్నారు. వారు తమ్మును తాము **కట్టుకొనుచుండు** పనుల్లో నిమగ్నమై యుండాలని యూదా తన పాఠకులకు గుర్తుచేస్తున్నాడు. అలాగని, దేవుడు వారిని తమ సొంత విధానలకు విడిచిపెట్టేసాడని అర్థం కాదు. దేవుని ప్రజల సమాజమునకు వారి

ఆత్మసంబంధమైన పోషణ నిమిత్తము అవసరమైయున్న మూలాధారము **అతిపరిశుద్ధమైన విశ్వాసమై** యున్నది. విశ్వాసాంశము ప్రభువైన యేసు క్రీస్తు అయియున్నాడు. దీనికి తోడుగా, ఆయన అపొస్తలుల ద్వారా బయలుపరచబడిన విధంగా క్రీస్తు గూర్చి చెప్పబడిన విషయాలను "అతిపరిశుద్ధమైన విశ్వాసము" అలుముకొని యుంటుంది. అపొస్తలుల ద్వారా విశ్వాసము అందజేయబడటానికి పరిశుద్ధాత్మ సహకార సాధనమై యున్నాడు. ఇంతేగాక, పరిశుద్ధాత్మ విశ్వాసిలో నివసిస్తూ వాడు పాపము నుంచి తొలగి క్రీస్తునందు విశ్వసించునట్లు వానికి శక్తి కలిగించును. అందుచేత, వారు ఆకాంక్షించవలసి యుండిన ఆత్మసంబంధమైన ఎదుగుదలకు **పరిశుద్ధాత్మలో ప్రార్థన చేయుట** ఒక అంశమై యుండిందని యూదా తన పాఠకులకు ఉత్తరువులు జారీచేసాడు.

యూదా వ్రాయుచుండిన ఉత్తరము ముగింపునకు వచ్చుచుండగా, క్రైస్తవులు ఏదైన ఒక విషయాన్ని చేపట్టుటలో గల ప్రాముఖ్యతను యూదా తన పాఠకులకు గుర్తుచేసాడు. వారు అబద్ధ బోధకుల ఉపదేశములను ఎదిరించుట మరియు అపొస్తలిక విశ్వాసంలో గల వారి పట్టుదల, వారి విశ్వాసము మరియు వారి నిరీక్షణా ధ్యేయము యొక్క ఫలితాన్ని నిర్ధరిస్తుంది. "పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన బోధ"లో (వచనము 3) గల పట్టుదల అనగా, వారు దేవుని రాజ్యములో పాల్గొనుచున్నవారుగా జీవించుట యని అర్థం.

ఒకటి లేకుండా రెండవ దాని గూర్చి అనగా, దేవుని రాజ్యము గూర్చి గాని సరికదా, "అతిపరిశుద్ధ విశ్వాసము" గూర్చి గాని చెప్పుకొనబడజాలదు. ఈ రెండూ కూడ కచ్చితంగా ఒక్కటే విషయం కాకపోయినా, అవి కనీసం ఒకదానిపై మరొకటి ఆధారపడుతున్న అంశాలై ఉన్నాయి. యేసు పరిచర్య చేయుచుండిన కాలములో దేవుని రాజ్యము నెలకొని ఉండిందనే ఒక అవగాహన ఉండింది (మత్తయి 12:28), మరియు దేవుని రాజ్యము రాబోవుచున్నదనే అవగాహన కూడ ఉండింది (మార్కు 9:1). యేసు జీవితము మరియు బోధలు దేవుని రాజ్యమునకు ప్రవేశ ద్వారాములు తెరచినవి, కాని రాజ్యము ఆయన మరణము, పున:రుత్థానము, మరియు ఆరోహణము తరువాత యింకా ఎక్కువగా అనుభవింపబడింది. పెంతెకొస్తు దినాన పేతురు సువార్త ప్రకటించినప్పుడు తత్ఫలితంగా ప్రజలు మారుమనస్సునొంది బాప్తిస్మము పొందడం వలన దేవుని రాజ్యము ఉనికిలోనికి వచ్చిందను ఒక ప్రాముఖ్యమైన అవగాహన ఉన్నది (అపొస్తలుల కార్యములు 2:37-42). క్రీస్తు "మనలను అంధకార సంబంధమైన అధికారములో నుండి విడుదలచేసి, తాను ప్రేమించిన తన కుమారుని యొక్క రాజ్యనివాసులనుగా చేసెనని" పౌలు చెప్పగలిగాడు (కొలొస్సయులకు 1:13).

క్రైస్తవులు తమ జీవిత కాలములో దేవుని రాజ్యములో పాల్గొనుచున్నప్పటికిని, ఆ రాజ్యము కొరకు వారు ఎదురుచూస్తున్నారనే ఒక అవగాహన యింకా ఉన్నది. గనుక యూదా **కనిపెట్టుట** దిశగా తన సావధానమును మళ్లించాడు. దేవుని కొరకు కనిపట్టుట, ఆయన తన సొంత ప్రణాళికా ప్రకారము తన చిత్తమును ఆజ్ఞాపించునట్లు ఆయన కొరకు కనిపెట్టుట, దేవుని జనులలో అనేకులకు పరీక్షతో కూడిన ఎదురుచూపయ్యింది. యూదా యొక్క మానసిక భావము అంత భిన్నముగా లేకుండిన ఆత్మసంబంధమైన వాంఛ యొక్క చరమ స్థితికి కీర్తనకారులలో కొందరు చేరుకున్నారు. ఉదాహరణ "యెహోవా కొరకు కనిపెట్టుకొని యుండుము; ధైర్యము తెచ్చుకొని నీ హృదయమును నిబ్బరముగా

నుంచుకొనుము; యెహోవా కొరకు కనిపెట్టుకొని యుండుము" (కీర్తనలు 27:14); "మన ప్రాణము యెహోవా కొరకు కనిపెట్టుకొనుచున్నది; ఆయనే మనకు సహాయమును మనకు కేడెమునై యున్నాడు" అని వ్రాయబడి యున్నట్టు మనము చదువుతున్నాము (కీర్తనలు 33:21). పౌలు, యూదా వలెనే, కనిపెట్టుకొని ఉండటానికి ఏదో ఒకటి ఉన్నదని స్పష్టంగా చెప్పాడు. "రక్తమాంసములు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొని నేరవు" అని ఆయన చెప్పాడు (1 కొరింథీయులకు 15:50). మరణానికి ఈవల, క్రైస్తవులు రక్తమాంసములుగలవారై యున్నారు. విశ్వాసులు రక్తమాంసములు గలవారుగా గుర్తింపబడునంత కాలము, వారు వాంఛించడానికి, ఎదురుచూడటానికి ఏదో ఒకటి ఉంటుంది. క్రీస్తు సంబంధులు **ఎంతో ఆతురతతో** కనిపెట్టుకొని యున్నారని చెప్పినప్పుడు యూదా ఒక అనుభూతిని కలిగించాడనేది బలముగా హస్తగతం చేసుకొనబడినవ కోరికయై యున్నది (2 తిమోతి 4:8 చూడుము).

ఇదివరకే కనిపెట్టుకొని యుంటిమి అనేదానికిని, మరియు ఇంకా కనిపెట్టుకొని యుంటున్నాము అనేదానికిని మధ్య నున్న ఈ ఉద్రిక్తత దేవుని రాజ్యము యొక్క ప్రస్తుత కాల స్వాస్థ్యమును గూర్చిన దాని గుణలక్షణం మాత్రమే కాదు, కాని అది **నిత్యజీవమును** అనుభవించుటలో కూడా అభిన్న భాగమై యున్నది. క్రీసునందు నిత్యజీవము మొదలయ్యింది, కాని ప్రస్తుతం విశ్వసనీయత అనేది అసలు విషయమై యున్నది. అటువారువాత, క్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు, చివరి బాకా నాదము వినబడినప్పుడు (1 కొరింథీయులకు 15:52), గొప్ప రూపాంతరము కలుగుతుంది. క్షయమగు రక్తమాంసములు అక్షయతను ధరించుకుంటాయి. **మన ప్రభువగు యేసు క్రీస్తు కనికరము** చొప్పున, తాత్కాలికము మరియు క్షణభంగురమైన ఈ లోక జీవితం అక్షయతచేత మ్రింగివేయబడుతుంది. క్రైస్తవులు "జీవము" కొరకు వాంఛించినప్పుడు, అది అంతులేనిదని భావించుటనుబట్టి వారు పొరపాటుపడలేదు. "నిత్య" (*aiōnios*) అనే పదంలో కాలపరిమితి లేని పరిస్థితి స్వతస్సిద్ధమైనదై యున్నది. అట్లయినను, ఈ పదము జీవము యొక్క శ్రేష్ఠత్వమును సూచించుచున్న విధంగా జీవము యొక్క పరిమాణమును - అంతులేనిదైయుండు దానిని - సూచించడం లేదు. అది రానైయున్న యుగము యొక్క జీవముతో కూడిన గుణలక్షణమై యున్నది.[2] "నిత్య జీవము" యొక్క సంపూర్ణత యిక ముందు కలుగబోవునదై యుండగా, క్రీస్తునందుండుట అనగా "నిత్య జీవము" గూర్చి అదివరకే పట్టుసాధించిన ఒక అవగాహన కలదు.

ప్రత్యేకంగా పాత నిబంధనలో, "జీవము" అనేది దేవునితో గల సమాధానము, జ్ఞానము, మరియు ధన్యత చేత వర్ణింపబడు ఉనికి యొక్క శ్రేష్ఠత్వమును సూచిస్తుంది. "చూడుము, నేడు నేను జీవమును మేలును మరణమును కీడును నీ యెదుట ఉంచియున్నానని" మోషే ఇశ్రాయేలీయులతో చెప్పినప్పుడు (ద్వితీయోపదేశకాండము 30:15), కనాను దేశములో వారిదై యుండబోవుచుండిన జీవము యొక్క శ్రేష్ఠత్వమును ఇశ్రాయేలీయులు గుర్తుపెట్టుకొనవలెనని ఆయన వారికి పిలుపునిచ్చుచుండెను. అదే విధంగా, "కుమారుడు నతంతటతానే జీవముగలవాడై యున్నాడని" యేసు సెలవిచ్చినప్పుడు (యోహాను 5:26), దేవుడాయనకు అనుగ్రహించిన జీవము యొక్క శ్రేష్ఠత్వము గూర్చి ఆయన చెప్పుచుండెను. యేసు అనుభవించిన జీవము యొక్క అదే శ్రేష్ఠత్వమును ఆయన జనులు సహితం అనుభవిస్తారు. "నిత్య జీవము" ఇప్పుడున్నది, కాని అది మున్ముందు కూడ కలుగనైయున్నది.

యూదా చెప్పుతున్నట్టుగా, మనము ఆ జీవము కొరకు “ఆతురతతో” కనిపెట్టుచున్నాము.

క్రీస్తునందు పాలుపంపులుగలవారు రాబోవు యుగము యొక్క లక్షణమైయున్న ఈ లోక జీవములోని శ్రేష్ఠత్వములో తమ వంతు భాగమును పంచుకుంటారు. “కుమారునియందు విశ్వాసముంచువాడే నిత్యజీవముగలవాడని” యేసు సెలవిచ్చాడు (యోహాను 3:36). వారు దానిని ఇచ్చోట, ఇప్పుడే కలిగియున్నారు. ఇంకా, “నా మాట విని, నన్ను పంపినవానియందు విశ్వాసముంచువాడు, నిత్యజీవము గలవాడు” అంటూ ఆయన తన మాటలను కొనసాగించాడు (యోహాను 5:24). **దేవుని ప్రేమలో నిలుచునట్లు కాచుకొని యుండటానికి** అవసరమగు ఆత్మసంబంధమైన మూలాధారములలో పరిశుద్ధమైన జీవితం జీవించడం, దేవునికి ప్రీతికరమగు విధానల్లో ఆయనను ఆరాధించడం మరియు ఆయనను సేవించడం కూడ కలిసియున్నవి. ప్రభువు రాకడ కొరకు వెదకుచు దానిని ఆశించువాడు ప్రేమలో నిలిచియుండగలడు.

**వచనములు 22, 23.** ఒకడు బలహీనుడై యున్నాడు, అందువలన అబద్ధ బోధకుల సిద్ధాంత వ్యతిరేక బోధల చేత వాడు కొట్టుకొనిపోయాడు గనుక, క్రైస్తవులు వానిని తిరస్కరించవలసిందే మరియు వారు వాని గూర్చి మర్చిపోవలసిందే అని అర్థం కాదు. విశ్వాసులైనవారు **సందేహపడువారి మీద కనిరము చూపవలెను**. వారి సొంత జ్ఞానములో నమ్మకముంచినవారికి, విభజనలు కలుగజేసినవారికి, “దేవుని కృపను కామాతురత్వమునకు దుర్వినియోగపరచినవారికి” (వచనము 4), యూదా ఎక్కువ సమయమునియ్యలేదు. ఏది ఏమైనా, సందేహపడువారందరు మొత్తానికే దేవుని రాజ్యములోనికి ప్రవేశింపనివారు కాదు. విశ్వాసములో శిశువులను పోలినవారై యుండిన కొందరుండిరి, దేని యందు విశ్వాసముంచాలో, దేనిని నమ్మాలో మరియు ఎలా దయగలవారై యుండాలో వారు యింకా సుస్థిరపర్చుకొనలేదు. వారు సహితం, “సందేహించువారితో కూడ” లెక్కింపబడిరి. విశ్వాసములో బలమైనవారై యున్నవారు ఇటువంటి వారిపై కనికరముగలవారై యుండవలెనని యూదా పిలుపునిచ్చుచున్నాడు. విశ్వాసులైనవారు సందేహించువారిని మరలా ప్రభువు యొద్దకు నడిపించవలసినవారై యుండిరి (యాకోబు 5:20 చూడుము).

ఈ వచనాలనుబట్టి చూస్తే, యూదా మనస్సులో రెండు లేదా మూడు గుంపులకు చెందినవారుండిరేమో అనేది నిశ్చయంగా తెలియడం లేదు. గ్రంథకర్త కనీసం రెండు విభిన్నమైన గుంపులను గుర్తిస్తున్నాడు. 22వ వచనంలో సందేహించువారి గూర్చి పరోక్షంగా ప్రస్తావించిన మీదట, **కొందరిని రక్షించుడి** అని రాస్తూ 23వ వచనంలో తన మాటలను కొనసాగిస్తున్నాడు. ఈ “కొందరు” అనేది సందేహించువారికి భిన్నమైనవారని అగుపిస్తుంది. బహుశా యూదా మూడు విభిన్న గుంపులకు చెందినవారిని గుర్తించాలని ఆశించియుంటాడు: (1) సందేహించు కొందరు, (2) **అగ్నిలో నుండి లాగినట్టు రక్షింపబడవలసిన** కొందరు, మరియు (3) విశ్వాసులు తమ **కనిరమును కనుపరచవలసిన కొందరు**. చివరి రెండు గుంపులకు చెందివారు దగ్గరి సంబంధంగలవారై యున్నట్టు అగుపించుట, యూదా రెండు గుంపులకు చెందినవారిని మాత్రమే ప్రస్తావించుచుండెనని సూచిస్తుంది. ఈ రెండూ కూడ పాక్షికంగా కలిసిపోయినవై యుండవచ్చు. ఈ మూడు గుంపుల మధ్య గల తీవ్రమైన అంతరమును చూపించాలని గ్రంథకర్త ఆశించియుంటాడనేది అసంభావ్యం. అగ్నిలో నుండి

లాగినట్టు రక్షింపబడాల్సిన వారిలో కొందరు సందేహపడువారు ఉండియుండవచ్చు. 22 మరియు 23 వచనములలో "కనికరము" అనే పదము కార్యరూపకమైన పదమై యున్నది.

"పాపమును ద్వేషిస్తూ, పాపిని ప్రేమించులో గల" ప్రాధాన్యత గూర్చినది యూదా పత్రిక ముగింపులోని ఈ వచనములలో ఇంత స్పష్టంగా నున్న సోదాహరణమైన చిత్రీకరణము బైబిల్‌లో మరొకటి లేకపోవచ్చు. ఒక సహోదరుడు పాపములోనికి లేదా సిద్ధాంతపరమైన పొరపాటులోనికి తొట్రిల్లి పడిపోవుటను ఒకరు గమనించినప్పుడు, అతనిని ప్రభువు నొద్దకు మరలా తీసికొనిరాడానికి అతడు తన శాయశక్తులా ప్రయాసపడాలి. విశ్వాసంలో అస్థిరంగా ఊగిసలాడుచుండు వానిని క్రైస్తవ సమాజము ఎన్నడును విడిచిపెట్టకూడదు.

### ముగింపు స్తుతిగీతము (వచనము 24-25)

**24-25 తొట్రిల్లకుండ మిమ్మును కాపాడుటకును, తన మహిమ యెదుట ఆనందముతో మిమ్మును నిర్దోషులనుగా నిలువబెట్టుటకును, శక్తిగల మన రక్షకుడైన అద్వితీయ దేవునికి, మన ప్రభువైన యేసుక్రీస్తుద్వారా, మహిమయు మహాత్మ్యమును ఆధిపత్యమును అధికారమును యుగములకు పూర్వమును ఇప్పుడును సర్వయుగములును కలుగును గాక. ఆమేన్.**

**వచనములు 24-25.** యూదా వ్రాయుచున్న పత్రిక చిన్నదైనప్పటికిని, దాని అంశము నేటి పాఠకునికి కొంత మేరకు విసుగుపుట్టించునది అయినప్పటికిని, బైబిల్‌లోని అత్యంత మనోహరమైన స్తుతిగీతాలలో ఒకటై యున్న స్తుతిగీతంతో యూదా తన పత్రికను ముగించాడు. విశ్వాసియైనవాడు తనను తాను కట్టుకొనుచు, దేవుని ప్రేమ యందు నిలుచునట్లు కాచుకొని యుండవలెనని యూదా ఇదివరకే వానికి గుర్తుచేసాడు. ఇప్పుడు వ్యక్తిగత బాధ్యత గూర్చి అతడిచ్చిన పిలుపును దేవుని కృపను గూర్చి హామీతో సమానం చేస్తున్నాడు, గనుక సందేహమే ఉండనవసరం లేదు. విశ్వాసి ప్రక్కలోనే క్రీస్తు ఎల్లప్పుడు నిలువబడి యుంటాడు, వానిని కాపాడుతూ వుంటాడు, వాడు తొట్రిల్లకుండా నిరోధిస్తాడు. **తొట్రిల్లకుండ మిమ్మును కాపాడగలవాడు** ప్రభువైన యేసు క్రీస్తే. మితిమీరిన ఆత్మవిశ్వాసం కలిగియుండునట్లు విశ్వాసిని ప్రోత్సాహించునది ఏదియు ఈ మాటల్లో లేదు. విశ్వాసంలో సుస్థిరంగా నిలువబడి యుండాల్సిన బాధ్యత వాని భుజాలపై నుండి తొలగింపబడకూడదు. క్రీస్తునందు విశ్వాసముంచువాడు. మార్గనిర్దేశనము కొరకు ఆయన వైపు చూచువాడు, మారుమనస్సు నొంది పాపము నుంచి మరలువాడు - సుస్థిరంగా నిలిచియుండువాడు ఇతడే అనే అభయం మనకున్నది. దేవుడు (వానిని) **తన మహిమ యెదుట ఆనందముతో నిర్దోషిగా నిలువబెట్టును.**

**దేవుడు రక్షకుడని** చెప్పుచునే, అదే సమయంలో ఆయన ఒక న్యాయాధిపతియై యున్నాడని భావించుటలో యూదా ఎటువంటి కష్టాన్ని ఎదుర్కొనలేదు (వచనము 4). దేవుడు న్యాయాధిపతియై యున్నట్లయితే, యేసు కూడా న్యాయాధిపతియే. 15వ వచనంలోని ధ్వనింపు ఇదే. **యేసు క్రీస్తును** గూర్చియు, దేవుని గూర్చియు యూదా సమానముగా హెచ్చింపబడిన దృక్పథంతో దృష్టించాడు క్రైస్తవ విశ్వాసం, దైవకేంద్రితమైనదై యున్నది.

అది క్రీస్తు కేంద్రితమైనదై యున్నది. గనుక సమస్త ఉదారత, సమస్త మంచితనము, సకల సద్గుణము, సకల ఆరాధన, సమస్త స్తుతి దేవుని **మహిమ, మహోత్మ్యము, ఆధిపత్యము, అధికారము** నిమిత్తమే. ఆమేన్.

## అన్వయము

### ప్రభువు కొరకు కనిపెట్టుట (వచనములు 20-21)

అనేక సంవత్సరముల తరబడి, Annie May Alston Lewis, Memphis, Tennessee, లోని Harding University Graduate School of Religion లో ఒక గ్రంథాలయాధికారిగా పనిచేసింది. గ్రంథాలయమంటే, తన యొద్ద విద్యనభ్యసించిన విద్యార్థులంటే ఆమెకు ఎంతో ఇష్టం. తన విద్యార్థులు కీర్తన 130ని ప్రేమించునట్లు ఆమె వారికి నేర్పించింది. ఈ కీర్తనలోని 6వ వచనం ఇలా వ్రాయబడి యున్నది, "నా ప్రాణము ప్రభువు కొరకు కనిపెట్టుచున్నది, కావలివారు ఉదయము కొరకు కనిపెట్టుట కంటె ఎక్కువగా నా ప్రాణము కనిపెట్టుచున్నది." ఆమెకు ప్రీతిపాత్రమైన కీర్తనలలో 130 కీర్తన ఒకటై యున్నదని ఒప్పుకొనడానికి ఆమె వెనుకంజవేయలేదు. 2006 మార్చి మాసం 9వ తేదీన యాన్నీ మే ఈ లోకాన్ని విడిచివెళ్లింది. ఆమె నడచిన మార్గంలో నడచిన మనమందరము ఆమెను ఇంతలోనే మర్చిపోజాలము. మనము జ్ఞాపకముంచుకుంటాము, మనము కనిపెట్టుకొని యుంటాము. ఆమె మనలను 130వ కీర్తన వైపుగా మళ్లించింది గనుక మనము కూడగట్టుకొనగలిగిన ధైర్యం కంటె ఇంకా కొంచెం ఎక్కువ ధ్రుఢసంకల్పంతోను సహనంతోను మనము కనిపెట్టుకొని యుంటాము.

నాకు ఆశించినంత సహనం లేదని నేను తప్పక ఒప్పుకొనాల్సి వున్నది. ఎవరికొరకైనా గాని నేను కనిపెట్టుకొని యుండటానికి నాకు చాలా కష్టమవుతుంది. ప్రభువు కొరకు కనిపెట్టుకొని యుండటానికి కూడ నాకు కష్టమవుతుంది. నేను కనిపెట్టుకొని యున్నప్పుడు, ఆయన తన ఉద్దేశములను నేను అనుకొనని రీతుల్లో నెరవేర్చుచున్నాడని నేను తెలిసికొన్నాను. నేను అనుకొనని కాలక్రమ పట్టిక ప్రకారం ఆయన వాటిని సంభవింపజేయుచున్నాడు. యూదా వలె, మనము ఎంతో ఆతురతతో కనిపెట్టుకొని యున్నాము. భవిష్యత్తు అంతా అనిశ్చయమైనదై యున్నది. చేయబడాల్సిన పనులున్నాయి. మనము ప్రేమించుచున్నవారు మారాలని మనము ఆశిస్తున్నాము. సహించాల్సిన శ్రమలున్నాయి. ఎక్కడ చూచినా బాధయే, మనము వీడ్కోలు చెప్పాల్సినవారున్నారు. ఇదంతా దేవుడు నియమించిన సమయంలో చక్కగా జరుగుతుంది. మనలను మనము ఆయన హస్తాలకు అప్పగించుకొనుచున్నాము, గనుక మనము ఆతురతతో కనిపెట్టుకొని యున్నాము.

"ఆతురతతో కనిపెట్టుట" అనే విషయాన్ని కనీసం రెండు విధాలుగా వివరించవచ్చు. ఒకడు ఆతురతతో కూడిన ఆపేక్షతో కనిపెట్టవచ్చు. మరొకడు ఒక చిన్న పిల్లవాడు క్రీస్తు జయంతి పండుగ కోసం కనిపెట్టుకొని యుండునట్లు కనిపెట్టవచ్చు. ఏది ఏమైనా, ఆతురతతో కనిపెట్టుటలో మరొక అవగాహన కలదు. అతురత అనంటే అది మన అనిశ్చయతను సూచింపవచ్చు. ఆతురత కలిగియుండుట అంటే భయాందోళన గల అవగాహనయై యుండవచ్చు, తెలియని దాని గూర్చిన భయమై యుండవచ్చు. మనము

ఆతురతతో కనిపెట్టుదుమని యూదా చెప్పినప్పుడు, మనము మొదట చెప్పుకున్న అర్థంతో యూదా ఈ పదమును ప్రయోగిస్తున్నాడు. క్రైస్తవులు *క్రీస్తు రాకడ కొరకు* ఆతురతతో ఉన్నారు, ఆయన రాకడ గూర్చి కాదు.

---

సూచికలు

[1]ఇదే పదము మరొక చోట, 1 కొరింథీయులకు 2:14; 15:44, 46 మరియు యాకోబు 3:15లో అగుపిస్తుంది. Walter Bauer ప్రకారం, ఈ పదము దాని ప్రధాన లక్షణము (ఆత్మ) యొక్క అనుభవ విస్తీర్ణతకు తారతమ్యములో, "సహదసిద్ధమైన లోక జీవితమునకు మరియు దానికి సంబంధించిన సమస్తమునకు సంబంధించినదై యున్నది." (Walter Bauer, *A Greek-English Lexicon of the New Testament and Other Early Christian Literature,* 3d ed., rev. and ed. Frederick William Danker [Chicago: University of Chicago Press, 2000], 1100.) [2]*Aiōnios*, "నిత్య," అనే పదము, "యుగము" (*aiōn*) అని అర్థమిచ్చు నామవాచకము యొక్క విశేషణా రూపమై యున్నది. గనుక "నిత్య" అనే పదమునకు "రానైయున్న యుగము యొక్క లక్షణము" అనేది సరైన అర్థమై యున్నది. ఒక విశ్వాసి బాప్తిస్మ సమయంలో క్రీస్తును ధరించినప్పుడు, వాడు ఏదో ఒక విధంగా రానైయున్న యుగంలో అనుభవింపబడాల్సిన జీవమైయున్న జీవమునకు వాగసుడగును.